## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



**కొడంగల్,సెప్టెంబర్ 25ప్రభాతవార్త:** వర్షాలకుపంటనష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని తెలంగాణా రైతు సంఘం జిల్లా కార్యదర్శిగంటి సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు.గురువారం కొడంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని రైతులు కష్టపడి పంటలకు పెట్టుబడి పెట్టిపంట పండించి చేతికి వస్తుందని ఆశతోఉన్న రైతులకు వర్షాలతో నిరాశే మిగిలిందన్నారు.ఏ పంటలు వర్షానికి దెబ్బతిన్నాయోప్రభుత్వం వ్యవసాయశాఖ అధికారులు ద్వారా సమాచారంతీసుకొని జిల్లావ్యాప్తంగా నష్టపోయినరైతులకు నష్టపరిహారం అందించా లన్నారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని డిమాండ్ చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**తాండూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త** : దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను తాండూరులో ఘనంగా జరపుకొన్నారు. బిజెపి సేవా పక్షంకార్యక్రమంలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్బంగా గురువారం తాండూరు పట్టణంలోని 19వ వార్డు సీతారాంపేట్ శక్తి కేంద్రం ఇంచార్జ్, బిజెపి జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకట్ ఆద్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బూత్ నెం. 148, 149, ఎస్సీ, ఎస్టీలతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా తదితరులు సహపంక్తి భోజనం చేశారు. బిజెజి జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మ్యాతరి లాలయ్య, బూత్ అధ్యక్షులు విక్రాంత్, బోరె అంబదాస్, ప్రమోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాలకు ధరఖాస్తులస్వీకరణ



మద్యం దుకాణాల రిజర్వేషన్ల జాబితాను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టరన ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః** జిల్లాలో నూతన మద్యం ఫాలసి 2025-27 సంవత్సరానికి గా ను శుక్రవారం నుంచి ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. జిల్లాలో 59 మద్యం దుకాణాలకు సంబంధించి 17 మద్యం దుకాణాల ు రిజర్వేషన్ క్రింద కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం వీడియో కాన్ఫరె న్సు హాలు నందు అబ్కారి శాఖ అధ్వర్యంలో చేపట్టిన వికారాబాద్ జిల్లాలో నూతన మద్యం దుకాణాల కేటాయింపులో ఎస్సి క్యాటగిరి9, ఎస్టి క్యాటగిరి 2, గౌడ కులాలకు 6 మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని, మిగతా 42 మద్యం దుకాణాలకు ఓపన్ క్యాటగిరి క్రిందకు వస్తాయని తెలిపారు. ఆసక్తి గల వారు రూ.3లక్షలు (నాన్ రిఫెండబుల్ అమౌంట్ ) డీడీ రూపంలో చలాన్ ద్వార దరకాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 26 నుండి అక్టోబర్ 18 వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 23న జిల్లా కాలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్దతిన మద్యం దుకాణాలను ఎంపిక చేసి కెటాయించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ బాస్కర్, డీటీడీఓ కమలాకర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ మాధవ రెడ్డి, పాల్గొన్నారు.

## ఓయో సెంటర్ నడపటంపై ..మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** జిల్లాలోని పోచారం మున్సిపాల్టీ పరిధిలోని అన్నోజిగూడ,సంస్కృతి టౌన్‌షిప్ ఏరియా గ్రేటెడ్ కమ్యూనిటీ కాలనీలోని ఓ రెసిడెన్షియల్ భవనంలో ఓయో సెంటర్‌ను అక్రమంగా నడుపుతున్నారని దీని వల్ల ప్రజలకు ఇబ్బందికరంగ మారిందని, ఆ సెంటర్ నడపకుండా నిర్వాహకులపై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు పలువురు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు పలువురు స్థానికులు విచ్చేసి జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్లకు, డిఇఓకు, పోలీసు,మున్సిపల్ సంబంధిత అధికారులకు, ఒయో సెంటర్ నిర్వాహణపై వారిపై కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కాలనీలోని రెసిడెన్షియల్ భవనంలో ఒయో సెంటర్ నడపటం, లాడ్జ్‌గా మారుస్తూ దానిలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు, దీంతో కాలనీవాసులకు, పాఠశాల విద్యార్థులకు, స్థానికులకు ఇబ్బందికరంగ ఒయో సెంటర్ మారిందని వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. మహిళా ఉద్యోగులకు, కార్మికులకు ఈ సెంటర్ ఇబ్బందికరంగ మారిందని, పార్కింగ్ సమస్య కూడ ఏర్పడుతుందని ఒయో సెంటర్‌లో మద్యం, డ్రగ్స్ వినియోగం వంటి విషయాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు కోరారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఒయోను తరలించాలని, రెసిడెన్షియల్ భవనంలో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

**మహేశ్వరం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతనంగా నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఒక వర్గం వారిని తీసుకువచ్చి వారికి ఇండ్లను కేటాయించడంపై రెండు సంవత్సరాల కిందట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానికులకే ఇండ్లను కేటాయించాలని...మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు స్థానిక ప్రజలతో కలిసి నాడు పోరాటం చేసినందుకు శ్రీరాములుతో పాటు బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అందులో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలోని జ్యాడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు పేషీ కోసమై ..జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు బిజెపి నాయకులతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల వల్ల నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతున్నామని,భారతీయ జనతా పార్టీ నాయకులకు కేసులు కొత్త కావు అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామన్నారు.ఆ పోరాట కారణంగానే ఇటీవల స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్నటువంటి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హయాంలో శంకుస్థాపన చేశారని నేటికీ ఆ పనులు పూర్తి కాలేదని తెలియజేశారు. సీనియర్ అడ్వకేట్ అశోక్, బిజెపి నాయకులు మాధవ్, యాదయ్య గౌడ్, మండల ఈశ్వర్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాదారం రమేష్ గౌడ్, రామకృష్ణ,యాదయ్య, మంత్రి కరుణాకర్, ప్రభాకర్ రెడ్డి, ముయ్యాడా శివకుమార్ కోర్టుకు హాజరైనా వారిలో ఉన్నారు.

# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్‌జిల్లాప్రతినిధి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** జాతీయ రహదారుల నిర్మాణ పనుల కోసం భూసేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆయా సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జాతీయ రహదారుల నిర్మాణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయనతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ. పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంకు సంబంధించి రోడ్డు విస్తరణపై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి కోర్టు కేసులను వివరంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకుని తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, ఎస్‌డిసిఎల్ సూపరిండెంట్ మాలతి, ఎన్‌హెచ్ఎ పిడి శ్రీనివాస్‌రావు, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ రహదారుల నిర్మాణ పనులపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పలువురు అధికారుల దృశ్యం

## అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు



జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలు,సంబరాలు బతుకమ్మ, కోలాటం ఆట ఆడిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుపాప్తా



_డిఆర్‌ఓహరిప్రియ,పాల్గొన్న జిల్లామహిళాఅధికారులు,పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బతుకమ్మ ఉత్సవాలు -సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పాల్గొని డిఆర్‌ఓ హరిప్రియతోకలిసిమహిళా అధికారులతో, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆట, కోలాటం ఆటలు వారు ఆడారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగ ఐదవరోజున అట్ల బతుకమ్మను పురస్కరించుకుని జిల్లాఅధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ బతుకమ్మ ఉత్సవాల్లో డిఆర్‌డిఎ, విద్యాశాఖ, సిపిఓ,మెప్మా, డిటిడిఓ, జిల్లా బిసి,ఎస్సీ, మైనార్టీ సంక్షేమ శాఖల మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ ఆట ఆడారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ ప్రతి రోజు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి రోజుకు ఒక తీరు నైవేద్యంలు సమర్పించి మహిళలంతా ఎంతో ఉత్సాహంగ బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. ఆటలు ఆడటంవల్ల వారి మానసికంగా ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని ఆమె అన్నారు. వారితో పాటు డిఆర్‌డిఓ సాంబ శివరావు,సిపిఓ శేఖర్, జిల్లా బిసివెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, మైనార్టీ అధికారి కాంతమ్మ, ఉపాధి కల్పనా అధికారిరాధిక, పాల్గొన్నారు.

## చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**పూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని గురువారం కోడంగల్ పోలీసులు అరెస్టుచేసి చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.కోడంగల్‌లో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ఓదర్గా, మూడు స్మశాన వాటికలను కూల్చివేశారు. ఇందుకు నిరసనగా ర్యాలీ నిర్వహించేందుకు పూనుకున్న మస్లింలకు మద్దతు తెలిపేందుకు వెళుతున్న మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్టుచేసి సాయంత్రం వదిలిపెట్టారు.ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దత్తు తెలిపారు.ఈ సందర్భంగామాజీఎమ్మెల్యేలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నియంత్రత్వ దోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదిల్,లక్కం సత్యనారాయణ, పరిగి నియోజక వర్గంలోని వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

## గంజాయిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**తాండూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులోటాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారు. కర్ణాటక నుండి తాండూరుకు గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 1100గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. గురువారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కేసు వివరాలను ఓ ప్రకటన ద్వార వెల్లడించారు. కర్ణాటక రాష్టం నుంచి కలుబురిగి జిల్లా సేడం పట్టణానికి చెందిన ఖాసీం పటేల్ అలియాస్ ఖాసీం అనే వ్యక్తి తాండూరుకు గంజాయిని రవాణా చేస్తున్నారని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందడంతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్‌ఫోర్స్ సీఐ అన్వర్ ఫాష బృదం దాడులు చేపట్టారు. కర్ణాటక నుండి తాండూరుకు రైల్లో గంజాయిని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 1100గ్రాముల ఎండు గంజాయిని గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. నిందితున్ని విచారణ నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణాతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.



గంజాయిని పట్టుకున్న పోలీసులు..

## కాంట్రాక్టర్‌పై చీటింగ్ కేసు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** యాలాల ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రైస్‌మిల్లుకు సకాలంలో యంత్రాలు సమకూర్చలేని కాంట్రాక్టర్‌పై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పల్లవి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాని విజయభాస్కర్‌రెడ్డిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. యేడాది క్రితం రూ.54 లక్షల వ్యయంతో యాలాల మండలం చెన్నారం-దౌలాపూర్ గ్రామాల మధ్య రైస్‌మిల్లు నిర్మాణ పనుల చేపట్టారు. కాంట్రాక్టు పొందిన పల్లవి ఇన్‌ఫ్రా సంస్థకు అడ్వాన్సుగా ఆర్టీజీఎస్ ద్వారా డబ్బులు చెల్లించారు. రూ.18.69 లక్షలకు సంబంధించి యంత్రాలను అమర్చకుండా కాంట్రాక్టర్ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చినా ఫలితం లేకపోవడంతో ఈనెల 14న చైర్మన్ సురేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు. ఇలా ఉండగా రైస్‌మిల్లుకు చెల్లించిన అడ్వాన్సులపై గురువారం జిల్లా పౌరసరఫరాల సీనియర్ ఇన్‌స్పెక్టర్ కవిత నేతృత్వంలోని అధికారుల బృందం విచారణ జరిపింది. యాలాల పీఏసీఎస్ ఆఫీసును, నూతనంగా నిర్మించిన రైస్‌మిల్లును సందర్శించి డాక్యుమెంట్లను పరిశీలించారు. దీనిపై సమగ్ర నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామని ఆమె తెలిపారు. ఇలా ఉండగా ఎవరెవరిపై ఎలాంటి చర్యలు చేపడతారనేది చర్చనీయంగా మారింది.

## జమ్మి చెట్టును నాటిన మాజీ మంత్రి సబితారెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా తుక్కుగూడ రావిరాల లోని అతి పురాతన శ్రీ లక్షీ ్మ నర్సింహా స్వామి వారి దేవాలయ పరిదిలో జమ్మి మొక్కను మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి నాటి నీరు పోశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు.వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లను తెలంగాణ రాష్ట వృక్షంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు - గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ సంతోష్ కుమార్ తీసుకున్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. హరితసేన రాష్ట కోర్డినేటర్ గ్రరెపల్లి సతీష్, హరితసేన మహిళావిభాగం అధ్యక్షులు మాధురి వెంకటేష్, చేవెళ్ల హరితసేన ఇంచార్జ్ పృథ్వి, మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ లక్ష ్మయ్య, సురేష్ మాజీ సర్పంచ్, విష్ణువర్ధన్ రెడ్డి, సుమన్, లావణ్య రాజు పాల్గొన్నారు.



# మాజీ ఎంపి కోసమే త్రిపులార్ అలైన్‌మెంట్ మార్పులు



త్రిపులార్ వద్దురా మాభూములు మాకేకావాలి రైతుల సమావేశంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి

**పూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**

పేదరైతుల జీవన ప్రమాణాలతో చెలగాటమాడే రీజినల్ రింగురోడ్డు కాదిది రాక్షసరింగురోడ్డు అని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి అభివర్ణించాడు.త్రిపుల్‌ఆర్,రేడియల్ రోడ్ల అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా గురువారం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహ్మాసామి సమావేశ మందిరంలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడారైతులు కాకుండా చిన్న,సన్నకారు రైతుల భూములనుండే వెళ్లే ఈ ప్రిపుల్‌ఆర్ రోడ్డును పాత అలైన్‌మెంట్ ప్రకారమే తీసుకు వెళ్లాలని సూచించారు.ఈ ప్రాంతంలో మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి భూములు ఉన్నందుకే ఆయన స్వలాభంకోసమే ఇక్కడినుండి త్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ ఇచినట్టు అనిపిస్తోందని ఆరోపించారు.అలైన్‌మెంట్‌ను మార్చాలని తాను ఇప్పటికే కేంద్రమంతి గడ్కరి,రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు లేఖరాశానని వివరించారు. తనకు దుర్మార్గులు తండ్రీకొడుకులతో తప్ప ఇతరపార్టీల నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయని బిఆర్ఎస్ నేతలు కేసిఆర్,కేటీఆర్‌లను ఉద్దేశించి నర్మగర్భంగా పేర్కొంటూ,స్పీకర్ ప్రసాద్‌కుమార్, పరిగి,చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి,యాదయ్యలను కలిసి అలైన్‌మెంట్ మార్పుకు ఒప్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.రోడ్లు వద్దని చెప్పడం సరికాదని రోడ్లు నిర్మించడంవల్ల రవాణా సౌకర్యంపెరిగి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వివరించారు.రోడ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు సమకూర్చితే,భూముల సేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు.త్రిపులార్‌ను తానేతెచ్చాను,రైల్వేలైన్‌ను తానే తెచ్చాను,అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జాతీయ రహదారి నాల్గులైన్ల రోడ్డును తానేతెచ్చాను, రేడియల్‌రోడ్డును తానే తెచ్చాను అని చెప్పుకునే ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి పేదరైతుల గోసకు పాపాన్నికూడా తానే తెచ్చినట్లు చెప్పుకోవాలిగా అని ఎద్దేవ చేశారు.రాకంచెర్లలో పేరుగాంచిన రాకమ్మ దేవాలయం,ముచుకుంద కోనేరుతోపాటు మరికొన్ని దేవాలయాలు త్రిపుల్‌ఆర్‌లో పోతున్నాయని అన్నారు.ప్రస్తుత అలైన్‌మెంట్‌కోసం ఎవ్వరిని నిందించకండి రాస్తారోకోలు,దర్నాలు చెయకండి వారంరోజుల్లో సిఎం రేవంత్‌రెడ్డిని,కేంద్రమంత్రి గడ్కరిని కలిసి వివరిస్తా.అలైన్‌మెంటును మార్చకుంటే మీతోపాటు ఉద్యమానికి సిద్దంగా ఉంటానని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి మాట్లాడుతూ త్రిపుల్‌ఆర్‌ను పాత అలైన్‌మెంట్ ప్రకారమే తీసుకు వెళ్లాలని సూచించారు.రైతులు నష్టపోకుండా భూమికి భూమి ఇవ్వాలని,లేని పక్షంలో ప్రైవేటు మార్కెట్‌కు అనుగునంగా నష్టపరిహారం చెలించాలని డిమాండ్ చేశారు.త్రిపుల్‌ఆర్‌ను మార్చేందుకు కర్త,కర్మ,క్రియ అన్నీ ఎంపి విశ్వేశ్వరరెడ్డియేనని ఆయన వెంట పార్టీలకతీతంగా వచ్చి ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.మాజీ ఎంపిపి మల్లేశం మాట్లాడుతూ పాత అలైన్‌మెంట్ ప్రకారమే త్రిపుల్‌ఆర్‌ను నిర్మించాలని,రేడియల్‌రోడ్డును మార్చి నాగర్‌గూడానుండి వయా కుత్బుల్లాపూర్,మేడికొండ మీదుగా పూడూరుకు తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు.అంతకు ముందు ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి వివిధ పార్టీల నాయకులు,రైతులతో కలిసి రాకమ్మ దేవాలయం,ముచుకుంద కోనేరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్,మాజీ ఎంపిపి మల్లేశం,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పి నర్సింహ్మారెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు మారుతీకిరణ్ బూనేటి,శరత్‌చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,వివిధపార్టీల నాయకులు మల్లేష్‌పటేల్,అనీల్,లక్కం సత్యనారాయణ, రయిస్‌ఖాన్, తాజుద్దీన్, గోవార్ధన్‌రెడ్డి, రాఘవేందర్,సిపిఐ నాయకులు వెంకటయ్య,పూడూరు, పరిగి,వికారాబాద్,నవాబ్‌పేట్,మోమిన్‌పేట్ మండలాలకు చెందిన రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

-ఆలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుంది భక్తులచే నిత్యపూజ లందుకుంటున్న శ్రీనల్లపోచమ్మ ఆలయాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు సాదరంగా స్వాగతం పలుకారు. ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి ఎమ్మెల్యే శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు. ఎమ్మెల్యేవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌సేట్, ఆలయ కమిటీ చైర్మన్ మల్లయ్య, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## చిరుధాన్యాలతో జీవన ప్రమాణాల మెరుగు

-చౌటకూరులో పోషణ మహోత్సవంలో సిడిపిఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ ప్రియాంక

**చౌటకూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
చిరుధాన్యాల ఆహారంతో మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఫలితంగా జీవనప్రమాణాలు పెరుగుతాయని జోగిపేట ఐసిడిఎస్ సిడిపిఓ ప్రియాంక అన్నారు. మండలకేంద్రమైన చౌటకూరులో గురువారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ ప్రియాంక మాట్లాడుతూ పోషకాలు అధికంగా ఉన్న ఆహారపదార్థాలను తీసుకోవడంతో రక్తహీనతను నిర్మూలించవచ్చని, సమతుల ఆహారంతో ఆరోగ్యవంతమైనజీవితాన్ని గడపవచ్చన్నారు. కిశోరబాలికలు, బాలింతలు, గర్భవతులు, 0నుంచి 5ఏళ్ల పిల్లలు, వృద్ధులు చిరుధాన్యాల భోజనంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బస్తీ దవఖాన డాక్టర్ హారి హరణ్, ఆయుర్వేద డాక్టర్ సరిత, ఐసిడిఎస్ పర్యవేక్షకులు అమృతవాణి, అంజుమ్, జిపిఓ సత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు అనసూయ, దుర్గమ్మ, నాగమణి, సత్యలీల, ఆశావర్కర్లు స్వరూప, శోభ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవతో గ్రామాల అభివృద్ధి

-మండల ప్రత్యేక అధికారులు



శివంపేటలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం దృశ్యం

**పుల్‌కల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పుల్‌కల్, చౌటకూరు మండలాల ప్రత్యేక అధికారులు బాలరాజ్, వసంత కుమారిలు అన్నారు. ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా గురూరం ముదిమాణిక్యం, శివంపేట గ్రామాల్లో నిర్వహించిన శ్రమదానంలో పాల్గొన్నారు. ఆయా మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో మొలకెత్తిన పిచ్చిమొక్కలను, ముళ్లపొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంచేశారు. ఈసందర్భంగా ఆయా మండలాల్లో అధికారులు బాలరాజ్, వసంతకుమారిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతతో ఆరోగ్యం అదుపులో ఉండటం తథ్యమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ వెంకటేశ్వర్‌రెడ్డి చౌటకూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, నాయకులు పడమటి రమేష్, యాదగిరి, మల్లికార్జున్‌గౌడ్, పంచా యతీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్‌దయాల్ జయంతి ఉత్సవాలు



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల కేంద్రం అన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రకృతి నివాస్‌లో పండిత్ దీన్‌దయాల్ జయంతి ఉత్సవాలు గుమ్మడిదలమండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ సేవా సంఘం నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ హాజరైప్రారంభించారు. కార్యక్రమంలో మండల పదాధికారులు ముత్యాలగౌడ్, అన్నారం బూత్ అధ్యక్షులు తాళ్ల నరసింహ, బిజెవైఎం మండల అధ్యక్షులు పంకజరొక్కడే, కొత్తపల్లి బూత్ అధ్యక్షులు మధుపెంటారెడ్డి, గంగాగౌడ్, తూర్పాటి రాజు, భాను, కోళ్ల రాజు, ప్రకృతి నివాస్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-కమిషనర్ జగ్జీవన్

**నారాయణఖేడ్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కమిషనర్ జగ్జీవన్ అన్నారు. నారాయణఖేడ్ పురపాలక సంఘం కార్యాలయం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమములో భాగంగా కమిషనర్ ఆదేశానుసారం 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమములో భాగంగా నారాయణఖేడ్ మునిసిపాలిటీలో తహసీల్దార్ మినీ స్టేడియంలో పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.జగ్జీవన్ మున్సిపల్ మేనేజర్, వాకర్స్ అసోసియేషన్ యూత్, ఉపాధ్యాయులు, వివిధశాఖల ఉద్యోగులు, మునిసిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నర్సాపూర్‌లో స్వచ్ఛతా హి సేవాకార్యక్రమం

**నర్సాపూర్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా నర్సాపూర్ రాయరావు చెరువు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి తెలిపారు. గురువారం కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ఆదేశాల మేరకు నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాయరావు చెరువు వద్ద స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ ఎల్లంకి నర్సాపూర్ కళాశాల ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సహకారంతో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాథ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాథ్ కార్యక్రమం లో భాగంగా నర్సాపూర్ రాయరావు చెరువు వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలన్నీ పరిశుభ్రం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ



నర్సాపూర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

పరిసరాలను చాలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కిష్టయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు అధికారులు మహేందర్ రెడ్డి, మల్లేశం, రాములు, మున్సిపల్ సిబ్బంది సన్న మురళి వినీత్ విష్ణు, ఎల్లంకి కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు నర్సాపూర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవాని మండపంలో ప్రత్యేకపూజలు చేసిన మాజీ ఎంపి



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎంపి బి.బి.పాటిల్

**జోగిపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జోగిపేటలోని జోగినాథ చౌరస్తాలో సిరి అండ్ స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాభవాని మాత వద్ద మాజీ పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానంమేరకు గురువారంనాడు ఆయన జోగిపేటకు వచ్చి సందర్భఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఇక్కడ గత ఇరవై ఐదు సంవత్సరాలుగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్‌రావు, నిర్వహకులు ముద్దుక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఎన్నో ప్రయోజనాలు

-బాబుసింగ్ మహారాజ్

-మహారాష్ట్రకు చేరిన తెలంగాణ ధ్యాన టీం

**కంగ్టి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండలం నుండి గురువారం స్థానిక ఆయుర్వేద డాక్టర్ నారాయణ పటేల్ ఆధ్వర్యంలో బంజారా కాశీపొరదేవికి ధ్యానటీం వెళ్లి అక్కడ భవాని సేవాలాల్ దీక్షదారులకు ధ్యానం విలువల గురించి మహారాజ్‌తోపాటు భక్తులకు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈధ్యానంతో ఏకాగ్రత, మానసిక, ప్రశాంతత, జ్ఞాపకశక్తి, ఆత్మజ్ఞానం కలుగుతున్నదని బాబూసింగ్ మహారాజ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఎక్కడో ఒక్కచోట కనీసం అరగంటపాటు ధ్యానంచేయడం ఎంతో ముఖ్యమని సందేశం ఇచ్చారు, ధ్యానం శిష్యులు, దత్తు, నారాయణ, రవీందర్‌లు పాల్గొని తమ నైపుణ్యం చూపించారు.

## పీపుల్స్‌ప్లాజాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



హైద్రాబాద్ పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మ వేడుకల దృశ్యం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు హైద్రాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్‌ప్లాజాలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకలకు భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి తననివాసం నుంచి డివిజన్ మహిళలతో కలిసి హైద్రాబాద్‌కు చేరుకుని బతుకమ్మ పాటలు ఆలపిస్తూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మలుజరుపుకున్న మహిళలకు మాజీమంత్రి కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

## గుంతలమయమైన రోడ్డును బాగు చేయాలంటూ సిపిఎం ధర్నా

**వెల్దుర్తి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తి నుండి జిల్లా కేంద్రమైన మెదక్‌కు గల రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి గౌరీ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానికంగా రోడ్డువద్ద నాయకులు రోడ్డు దుస్థితిని చూపుతూ ఆందోళన చేశారు. పాలకులు ఎవరు మారినా ఎన్నో ఏళ్లుగా మెదక్ రోడ్డుకు మరమ్మతులు జరగడంలేదని సిపిఎం మండల కార్యదర్శి గౌరీ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతులుచేసి ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఈరోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని సైకిల్‌యాత్ర చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఊరిని పట్టించుకోవడంలేదని సైకిల్ యాత్రలో పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై దృష్టిపెట్టి ప్రయాణికుల సౌకర్యార్థం వాహనదారులకు, బస్సులకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మణ్, వెంకటి, బాబు, సత్తయ్య, నర్సింలు, బ్రహ్మం, రవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినగర్‌లో బస్తీదర్శన్



శ్రీసాయినగర్ కాలనీలో బస్తీదర్శన్ నిర్వహిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలో విద్యుత్‌శాఖ అధికారులతో కలసి గురువారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి కాలనీలో కలియతిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో వీధిదీపాల స్తంభాల సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని, ఇంటర్నెట్‌కేబుల్స్‌తో కొంతవరకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం అందచేస్తానని కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వీర్‌శెట్టి, గోవర్ధన్ రెడ్డి, బ్రహ్మరాజు, రాజ్‌కుమార్, నాగేశ్వర్, చంద్రమౌళి, మురళి, మనోహర్, కాలనీ సొసైటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## కూష్మాండదేవిగా వనదుర్గమ్మ



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**పాపన్నపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
భక్తుల కోరికలు తీర్చే వనదుర్గమ్మ సన్నిధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దేవి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన చవితిని పురస్కరించుకుని గురువారం కూష్మాండదేవి రూపంలో (ఆకుపచ్చ రంగు పట్టువస్త్రం)తో ఏడుపాయల దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఏడుపాయల గుట్టలు దుర్గమ్మ నామస్మరణతో దద్దరిల్లాయి. భక్తులకోరికలు నెరవేరుతాయని ప్రగాఢ నమ్మకంతో భక్తులు భారీసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. రాజగోపురంలో ఉత్సవవిగ్రహాన్ని ఏర్పాటుచేసి ఉత్సవ విగ్రహాన్ని సైతం కూష్మాండమాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గోకుల్ షెడ్డులో రాజేష్‌శర్మ ఆధ్వర్యంలో గణపతిపూజతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని కుంకుమార్చన చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

**నేడు మహాలక్ష్మీదేవి(స్కందమాత)గా...**

శుక్రవారం పంచమిని పురస్కరించుకొని పెసరరంగు పట్టువస్త్రాలతో మహాలక్ష్మీదేవి(స్కంధమాత)గా దర్శనమివ్వనున్నారు.

## కంగ్టిలో స్వచ్ఛతా హి సేవ

**కంగ్టి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండలకేంద్రం అయిన కంగ్టిలో గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ నినాదంతో అందరూ కలిసి ఒకగంట శ్రమదానంచేయాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కంగ్టి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ తెలియపరచినది ఏమనగా, పరిసరాలను అన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీరు తాగాలని, ఇంటి చుట్టూ గుంతలలో నీటిని నిల్వ ఉంచరాదని, వాటి ద్వారా దోమలు పెరుగుతాయని, ప్లాస్టిక్, వస్తువులో కానీ, పాతటైర్లలో కానీ వర్షపునీటి నిల్వ ఉంటుందని, వాటి ద్వారా డెంగ్యూ వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులకు తెలియజేసారు, కార్యక్రమంలో ఎంపిడివో సత్తయ్యతోపాటు ఎంపివో సుభాష్, ఎపిఎం శ్రీనివాస్, కిపాయత్ అలీ, సంతోష్ సిసి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గామాత అలంకారంతో దుర్గమ్మ

-అమ్మవారిని దర్శించుకున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్

**పాపన్నపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారు గురువారం కూష్మాండ అలంకారంతో ఆకువచ్చవస్త్రాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి వనదుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. అర్చకులు ఆమెకు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

# రామాయంపేట వెనుకబాటుకు కారణం పద్మాదేవేందర్‌రెడ్డి

-కోనాపూర్‌లో రైతులను పట్టించుకోలేదు

-టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్‌గౌడ్ విమర్శ

**రామాయంపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘంలో అవినీతికి పాల్పడి సొంత గ్రామ రైతులను మోసం చేసిన ఘనత పద్మాదేవేందర్‌రెడ్డికే దక్కిందని టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచందర్‌గౌడ్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంతోపాటు రామాయంపేట పట్టణాన్ని అడుగడుగున అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తూ వెనకాబాటులో ఉంచారని ఆరోపించారు. టెండర్ అయినా పనులను సైతం ఆపిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఉదాహరణకు రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి దామరచెరువు బైపాస్ శివారువరకు మంజూరైన పనులను ఎవరు ఆపారని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా రైతుల సొమ్ము రూ.2కోట్ల26లక్షలు కాజేసి కోర్టుల చుట్టూ తిరుగుతున్న మీరు కాంగ్రెస్‌పార్టీని విమర్శించడం మానుకోవాలని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీని గాని నాయకులను గాని విమర్శించే అర్హత లేదన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతోనే అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తూ రామాయంపేటను పూర్తిగా అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ సమయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావ్, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు నియోజకవర్గానికి అహర్నిశలు కృషిచేస్తూ ముఖ్యమంత్రి నుండి ప్రత్యేకంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

## నేడు మెగా పేరెంట్స్ సమావేశం

**నారాయణఖేడ్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలో, ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాలను అనుసరించి, మెగా పేరెంట్స్ మీటింగ్ నేటి ఉదయం 10.30కు మధ్యాహ్నాం 1.00 గంటవరకు ఉంటుందని, కాలేజ్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ తెలిపారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు అయిన సంస్కరణలు ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, పంపిణీ, విద్యార్థుల స్పెషల్ రికగ్నిటేషన్, అటెండెన్స్, పోటీపరీక్షలు నిట్, ఎంసెట్‌లకు సంబంధించి. ఫిజిక్స్, ఖానావాలా, క్లాట్ ఎగ్జామ్‌ల ఆన్లైన్ క్లాసులు జరుగుచున్నవి. హెల్ప్ ప్రోగ్రామ్‌లోభాగంగా ధ్యానము, మానసిక ఒత్తిడి నివారణ, కళాశాల విద్యార్థినీవిద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నాయి. అదే సమయంలో కళాశాలలకు డిజిటల్ క్లాసెస్ త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిలోభాగంగా తల్లిదండ్రులు విలువైన సూచనలు సలహాలు తీసుకుంటూ, వారి పిల్లల విద్యాప్రగతిని, అకాడమిక్ పురోగతిని తెలపడంలోభాగంగా ఈసమావేశం ఏర్పాటుకు తప్పకుండా రావాలని కాలేజీ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్‌తోపాటు ఉపాధ్యాయ బృందం, సత్యనారాయణ, విట్టల్, ఓంప్రకాష్, బసవరాజ్, రమేష్, ఉపాధ్యాయురాలు కవిత, గంగాధర్, జ్ఞానేశ్వర్, మోహన్, హనుమంతు, ఇమ్రాన్, విద్యార్థినీవిద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా రావాలని తెలపడం జరిగింది.

## కాత్యాయనీదేవిగా అమ్మవారు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా కొర్విపల్లిలోని ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు కాత్యాయనీదేవి అవతారంలో దర్శనమిచ్చారు. అంబాజీపేట, మదూర్, చిన్నశంకరంపేటలో మాలధారులైన భక్తులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సిర్గాపూర్‌లో స్వచ్ఛతా హి సేవ



సిర్గాపూర్‌లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం దృశ్యం

**సిర్గాపూర్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతపాటిస్తే ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందని పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ, పంచాయతీకార్యదర్శి నవీన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిసభ్యులు పీరప్ప, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-డిసిహెచ్ఎస్ ఎండి.షరీఫ్



రోగులను మాట్లాడుతున్న డిసిహెచ్ఎస్ ఎండి.షరీఫ్

**జోగిపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
సీజనల్ వ్యాధులపట్ల వైద్యులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని డిసిహెచ్ఎస్ ఎండి.షరీఫ్ అన్నారు. గురువారం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలగూర్చి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆసుపత్రికివచ్చే రోగులపట్ల వైద్యులు సహనంతో ఉండి, వారిసమస్యలు తెలుసుకోవాలని, అంతేతప్ప దురుసుగా ప్రవర్తిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రసవం సమయంలో ఎవరికీ కూడా ఎవరూ డబ్బులు ఇవ్వకూడదని, ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్యసేవలు చాలాబాగా అందుతున్నాయని, వందపడకల ఆసుపత్రి డిసెంబర్‌లోపు పూర్తయితే సేవలు మరింత మెరుగవుతాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఒగర్భిణి విషయంలో గైనకాలజిస్ట్ వ్యవహారంపై వైద్యవిధానపరిషత్‌కు నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆయనవెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య, ఆర్ఎంవో అశోక్ తదితరులు ఉన్నారు.

## నేరెడిగుంటలో 160మందికి ఉచిత వైద్యచికిత్సలు



ఎమ్మెన్నార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరం

**జోగిపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నేరెడిగుంట గ్రామంలో ఎంఎన్ఆర్ వైద్యకళాశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో 160మందికి ఉచిత వైద్యచికిత్సలు చేశారు. డాక్టర్ సాయికిరన్ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులను ఉచితంగా అందచేశారు. ఈశిబిరంలో ఎమ్మెన్నార్ ఆసుపత్రి వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో చిత్తారమ్మ దేవాలయంలో వైభవంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
రామాయంపేట పట్టణంలోని శ్రీచిత్తారమ్మ దేవాలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల నాలుగవ రోజు సందర్భంగా అమ్మవారు కూష్మాండదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకారాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు చేశారు.
బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ భిన్న అలంకారాల్లో అమ్మవారు దర్శనమిస్తున్నారు. శుక్రవారం ఐదవరోజు ఉత్సవాలలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సగరసంఘం సభ్యులు తెలిపారు.

## మండలంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**వెల్దుర్తి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**
మండలవ్యాప్తంగా ఆయా గ్రామాల్లో దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా శుక్రవారం దుర్గాదేవికి మండల కేంద్రమైన వెల్దుర్తిలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని వడిబియ్యం సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎం.జలాల్పూర్ గ్రామశివారులో వెలిసిన కాళీమాత ఆలయంలో సైతం శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పరిసరప్రాంత ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



పద్యకవి డాక్టర్ బి.వెంకట్‌ను సత్కరిస్తున్న దృశ్యం

భజనలతో మానసిక ప్రశాంతత

**కొమురవెల్లి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక సామాజిక సాహిత్య కళా సేవల్లో భక్తులు, ప్రజలు సేవ చేయాలని పలువురు వక్తలు, శ్రీరామ భజన మండలి భక్తులు పేర్కొన్నారు. మండలపరిధిలోని ఐనాపూర్ రావిచెట్టు హనుమాన్ గుడిలో గురువారం శ్రీరామ భజన భక్తులకు ఆధ్యాత్మిక సన్మాన కార్యక్రమాన్ని ప్రముఖ పద్యకవి డాక్టర్ బి.వెంకట్, శ్రీరామ భజన మండలి సంయుక్తగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాయిత నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత భావాలతో భజన చేయాలన్నారు. భజన కీర్తనలు చేయడం వల్ల మనసుకు ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆధ్యాత్మికవేత్త, కట్ట మైసమ్మ గుడి చైర్మన్ సంపత్ తదితరులు మాట్లాడారు. ఐనాపూర్ గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ పద్యకవి డాక్టర్ బి.వెంకట్‌కు విశిష్ట సేవా రత్న బిరుదుతో శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి మెమోంటోను అందించారు. అలాగే బుడిగె గంగమ్మ, రామయ్య, కిష్టయ్య స్మృతికి చిహ్నంగా శ్రీరామ, శివ, దుర్గాదేవి భజన భక్తులను శాలువా, మెమోంటోలతో ఆధ్యాత్మికంగా సన్మానించారు. సన్మానం పొందినవారిలో నారాయణ, గురుస్వామి, రాంరెడ్డి, కానుగుల మల్లయ్య, పెద్ద గోపాల్‌రెడ్డి, ఊడెం పులిందర్‌రెడ్డి, కాయిత నరసింహారెడ్డి, తిరుమల వెంకటరమణ, జైన నరేష్, వెంకట్‌రెడ్డి, స్వామి, సత్యం,బాలనర్సయ్య, బాలకిషన్, కనకయ్య, బిక్షపతి, హెల్పర్ నర్సింలు, వివేక్, ఉదయ్, లోకేశ్, త్రినాధ్, రాములు ఉన్నారు.

సిఎం సలహాదారుడు నరేందర్‌రెడ్డికి సన్మానం

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త :** సిఎం వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని హైదారాబాద్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తింస్తుందని వేం నరేందర్‌రెడ్డి తెలిపినట్లు దరిపల్లి చంద్రం తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించాలని సూచించినట్లు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద సిబ్బందితో కలిసి స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు పక్కన వారసంత జరిగే ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తతోపాటు పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు వారంలో రెండు గంటలు స్వచ్ఛతకు కేటాయించాలన్నారు. పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచేందుకు తడి, పొడి చెత్తలను వేరు చేసి చెత్త వాహనాలకు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ కమిషనర్

## విద్యార్థులకు ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** దసరా సెలవుల్లో భాగంగా నంగునూర్ మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ అక్కెనపల్లి ఒకేషనల్ విద్యార్థులు జిల్లా కేంద్రంలోని ఆదర్శ చేనేత సహకార సంఘంలో నిర్వహిస్తున్న అపారెల్(ఫ్యాషన్ డిజైనింగ్) ఇంటర్న్‌షిఫ్ ట్రైనింగ్‌లో పాల్గొంటున్నారని ప్రిన్సిపల్ మంద జానయ్య గురువారం తెలిపారు. విద్యార్థులు ఫ్యాషన్ డిజైనింగ్‌కు సంబంధించిన వృత్తి విద్యాలోని అనేక నైపుణ్యలను, ఆధునిక పోకడలకు కొత్త కొత్త మెలకువలను వివిధ డ్రెస్‌లను కుట్టడం, మగ్గం వర్క్,టై అండ్ డై వంటి రంగాలలో నైపుణ్యలను పది రోజుల ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్‌లో నేర్చుకుంటారని తెలిపారు. .

## రోడ్డు ప్రమాదంలో బీహార్ వ్యక్తి దుర్మరణం

**(నందిగామ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త)**బ్రతుకుతెరువు కోసం బీహార్ రాష్ట్రం నుండి వచ్చిన దేవిలాల్ (37) అనే వ్యక్తి ఈనెల 23 రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఏఎస్ఐ గోపాల్ తెలిపారు. నందిగామ మండల కేంద్రంలో ర్నారెడ్డి అనే రైతు వద్ద పశువుల కాపరిగా పనిచేస్తున్న దేవిలాల్ సాయంత్రం తమ చుట్టాల వద్దకు మేకగూడ వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో మేకగూడ చౌరస్తా బైపాస్ జాతీయ రహదారినీ దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దేవిలాల్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఐదు మందిపిల్లలు ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడలేని కటిక పేదరికంలో ఉన్న దేవిలాల్ కుటుంబ సభ్యుల దీనస్థితిపై చలించిపోయిన మేకగూడ కాంగ్రెస్ యువ నాయకుడు బండారురాజు ముదిరాజ్ ఆర్థిక సాయం అందజేసి అంత్యక్రియలు జరిపించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సంఘటనపై మృతునీ భార్య కవితా ఫిర్యాదు మేరకు నందిగామ సీఐ ప్రసాద్ నేతృత్వంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో వలస కూలీల శిబిరంలో తీవ్ర విషాదం అలుముకుంది.

## పెన్షన్ దారులపై వివక్ష విడనాడాలి
### నిరసన వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**(నందిగామ సెప్టెంబర్ 25** ప్రభాతవార్త)నందిగామ మండలం లోని ..మామిడిపల్లి,అప్పారెడ్డిగూడ, మేకగూడ గ్రామ పంచాయతీల ముందు గురువారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జాంగారి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతుల, వికలాంగులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇన్చార్జ్ చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్, కర్మూరి సాయి మాదిగ, మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షురాలు మల్లమ్మ కాంగ్రెస్‌తోనే

## ఆడపడుచులకు కళ్యాణకాంతి

**షాద్‌నగర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఆడపడుచుల కళ్యాణానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో కొత్తూరు, నందిగామ మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలంలో 23 కళ్యాణ లక్ష్మి, 9 షాదీ ముబారక్ చెక్కులతో కలుపుకొని మొత్తం 32 మంది లబ్ధిదారులకు 32 లక్షల 3వేల 712 రూపాయలు అందజేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా నందిగామ మండలంలో 22 మంది లబ్ధిదారులకు 24,552 లక్షలు అందజేసినట్లు వెల్లడించారు. కొత్తూరు మండలంలో ఇన్ముల్ నర్వ, కొత్తూరు, కొడిచర్ల, మల్లాపూర్, సిద్దాపూర్, తీగాపూర్, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఉండగా, నందిగామ మండలంలో నందిగామ, రంగాపూర్, బుగ్గోని గుడా, చేగుర్, వీర్లపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఉన్నారు. పిల్లల వివాహాలు చేయలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు ఎందరో ఉన్నారని వారిని ఆదుకోవడమే లక్ష్యంగా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. భవిష్యత్తులోనూ భారీ ఎత్తున ఆడపడుచుల కళ్యాణాలకు ప్రభుత్వం సహకరించనుందన్నారు.

# సదుపాయాలు కల్పించాం.. చదివే బాధ్యత మీది

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

హుస్నాబాద్‌లోని ఇంజినీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కళాశాలలో రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలతోపాటు కాలిక్యులేటర్స్, ఇతర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్‌లో ఏర్పాటైన శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు కావల్సిన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు హాస్టల్ సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. నూతనంగా ఏర్పాటైన ఈ కళాశాల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి స్పెషల్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరామని, అందుకు అనుగుణంగా హుస్నాబాద్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేక స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇచ్చిందని, ఎవరైనా ఇంజనీరింగ్ చదవాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కళాశాల రాష్ట్రంలో మంచి గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రవీందర్ గౌడ్, జోనల్ ప్రెసిడెంట్ మార్గం రవీందర్, ఎంవిఐలు అపర్ణ, రవిందర్, సైదా, ప్రత్యూష, అమృతతో పాటు తదితరులు ఉన్నారు.

**అక్కన్నపేటలో...**

మండల కేంద్రంలో గురువారం రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ నిర్మాణానికి రూ. 50 లక్షల అంచనా వ్యయంతో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కన్నపేట మండలం అయినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు లేక ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారి కోరిక మేరకు ఎంపిడివో కార్యాలయానికి రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. ఇందుకు సంబంధించిన టెండర్ పూర్తయిందని, సాధ్యమైనంత త్వరలో ఈ కార్యాలయం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తామని తెలిపారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

## బతుకమ్మ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**చేర్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతులు మీదుగా బతుకమ్మ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.గురువారం బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ రూపొందించిన బతుకమ్మ వాల్‌పోస్టర్లను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఒగ్గు శ్రీశైలం, తాండ్ర ఆంజనేయులు, ఎర్రోళ్ళ యాదగిరి, తాండ్ర సాగర్, బండారి గళ్ళ కిరణ్‌కుమార్, గోనేపల్లి కుమార్, కొలిపాక శ్రీనివాస్, రవి, నగేష్ తదితరులు ఉన్నారు.

## ఫార్మసీలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
### మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బింగి శ్రీనివాస్



హుస్నాబాద్‌లో ఫార్మాసిస్టును సత్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఫార్మసీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఫార్మాసిస్టులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హుస్నాబాద్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బింగి శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక మెడికల్ షాప్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్టు పూర్తి చేసిన వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి దాసరి వినోద్, కనుకుంట్ల శ్రీనివాస్, ముంజ రమేష్, రావుల రంజిత్, కొంకటి నళిని, డాక్టర్ రవి, వేల్పుల సంధ్య, మహేష్, శృతివంశీ, బింగి వెంకటరమణ, దినేష్, శ్రీకాంత్, రామకృష్ణ, భగద్వాజ్, కనుకుంట్ల శశి, తిరుపతితో పాటు తదితరులు ఉన్నారు.

## క్యాసారంలో ఉచిత వైద్య శిబిరం

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 25 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు క్యాసారంలో గురువారం మెడిసిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకోగా అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా, క్యాసారం మల్లారెడ్డి, టిల్లురెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**గజ్వేల్ టౌన్, సెప్టెంబరు 25 (ప్రభాతవార్త):** పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పురోహితులు వితల మురళీమోహన్‌శర్మ సౌజన్యంతో అమ్మవారి వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దూబకుంట లక్ష్మణ్, నేతి ఆంజనేయులు, నరేష్, మల్లేశం, సంపత్, మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

## భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలి సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రావీణ్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని ఆర్‌డిఓలు, తహసీల్దార్లతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నిర్ణీత ప్రొఫార్మాలో అవసరమైన పూర్తి వివరాలు జతచేసి తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయానికి, ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు పంపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. నిర్ణీత గడువులోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకుగల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీలకు సంబంధించిన అప్లికేషన్‌లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సంబంధిత స్థలాలను పరిశీలించి విచారణ జరపాలని అధికారులకు సూచించారు. వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, జీఐఎస్ ఆధారిత సర్వే డిజిటైజేషన్ వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి, భూ రికార్డులను పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, అందోల్ ఆర్డీఓ పాండు, సంగారెడ్డి, జి.రాజేందర్, జిల్లాలోని తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్‌కు ఘన నివాళి

గజ్వేల్, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): బిజెపి సిద్ధాంత రూపకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని బిజెపి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్‌లు మాట్లాడుతూ సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహాను భావుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ అన్నారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు చేపట్టిన సేవా పక్షంలో భాగంగా నరేంద్ర మోడి మొదలు పెట్టిన స్వదేశీ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వదేశీ ఉత్పత్తులనే వాడాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, కార్యదర్శి శశిధర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్‌రెడ్డి, నాయకులు సుభాష్ చంద్రబోస్, రామచంద్రాచారి, జిల్లా రమేష్, నాయిని సందీప్‌కుమార్, మడుగురి నరసింహ, కాశమైన సందీప్‌కుమార్, మహేందర్, వేణుగోపాల్, కోటె స్వామి, శివలింగ బాలరాజు, అభినాష్‌చారి, రోహిత్, మహిళా నాయకులు భక్తమాల తదితరులు పాల్గొన్నారు.



పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

# సొసైటీని సందర్శించిన యూనివర్సిటీ విద్యార్థులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘంను చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ కోఠి విద్యార్థులు, సహకార యూనియన్ అధికారులు, సహకార శాఖ అధికారులు సందర్శించినట్లు ఆ సొసైటీ చైర్మన్ డా.రామిడి మధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట సొసైటీని వారు సందర్శించి సంఘం అభివృద్ధి, సంఘంలావాదేవీలను, పనితీరును సంఘం చైర్మన్ మధుకర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పాలకవర్గం సమిష్టి సహకారంతో సంఘం పాతభవనం, సెంట్రల్ బ్యాంకు నుంచి డిసిసిబి బ్యాంకుకు మారిన పరిస్థితితులు, సంఘాభివృద్ధి, సౌకర్యాల గురించి ఆయన వారికి వివరించారు. రైతులు దళారిలబారిన పడకుండ సంఘం ఉపయోగపడుతున్న విధానాన్ని వారికి చైర్మన్ వివరించారు. రైతులకు నాణ్యమైన మందులు, ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులను ఈ సంఘం నుంచి గ్రహించిన విషయాలను వారి గ్రామాల్లో రైతులకు తెలియజేసి వారిని చైతన్య పర్చాలని కోరారు. ఆ తరువాత సహకార శాఖ అధికారులు మాట్లాడుతూ శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మంచి ప్రయోజనాలు అందుతున్నాయని ప్రశంసించారు. పలువురు విద్యార్థులుపేర్కొంటూఈసంఘాన్ని సందర్శించటం వల్ల తమకు సహకార సంఘాలు రైతులు దళారీల బారిన పడకుండ ఆదుకున్న విధానం, ప్రాముఖ్యత గురించి తెలిసిందన్నారు. సహకార యూనియన్ అధికారులు సురేఖవాణి, ప్రమీలారాణి, భార్గవి, జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి, సంఘం డైరక్టర్లు వంగ భూమిరెడ్డి, ముద్దం ప్రతాప్‌రెడ్డి, కొండ బిక్షపతి, లక్ష్మిగారి నర్సింలు, ధీరావత్ బాబుసింగ్‌నాయక్, సంఘ సిఇఒ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘంను సందర్శించిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ విద్యార్థులు, సహకార యూనియన్ అధికారులు,సహకార శాఖ అధికారులు పాల్గొన్న

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సమక్షంలో డ్రా తీసిన వైనం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా కొత్త వైన్స్‌ల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి సమక్షంలో కేటగిరిలను డ్రా తీసి ఖరారు చేశారు. గురువారం మేడ్చల్-మల్కాజ్‌గిరిలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి యూనిట్స్‌కు సంబంధించిన కొత్త వైన్స్‌ల ఏర్పాటుకు కేటగిరిలను డ్రా పద్దతిలో కలెక్టర్ ఖరారు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో కొత్త వైన్స్‌షాపుల టెండర్స్ 2025-2027కు సంబంధించిన కేటగిరిలకు ఖరారు చేశారు. మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్‌కు సంబంధించిన 118దుఖాణాలకుగాను 101 దుఖాణాలను ఓపెన్ కేటగిరిలకు, 11గౌడ కులస్తులకు, 5షెడ్యూల్డ్ కులాలకు, 1 షెడ్యూల్డ్ తెగలకు కేటగిరిలుగ కేటాయించినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరి ఎక్సైజ్ యూనిట్‌కు సంబంధించి 88దుఖాణాలకు గాను 68దుఖాణాలను ఓపెన్ కేటగిరిలకు, 12గౌడ కులస్తులకు, 7షెడ్యూల్డ్‌కులాల వారికి, 1షెడ్యూల్ తెగల వారికి కలెక్టర్ మనుచౌదరి సమక్షంలో డ్రా పద్దతిలో కేటాయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ఎస్సీ డవలప్‌మెంట్ అధికారి, మేడ్చల్, మల్కాజ్‌గిరి యూనిట్స్ జిల్లా ఎక్సైజ్ అధికారులు, పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు
### -వైభవంగా దేవినవరాత్రి ఉత్సవాలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామ కళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీరామ-శారదా (శ్రీదేవి) శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 4వ రోజు గురువారం కామేశ్వరీదేవి అన్నపూర్ణదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అర్చకుల వేదమంత్రోచ్చారణాల మధ్య జరుగుతున్న పూజాది కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, భక్తులు పాల్గొంటున్నారు. ప్రతిరోజు కళ్యాణకామేశ్వరీ దేవికి అభిషేకం, అర్చన మూలమంత్రహోమాలు, సాయంత్రం లలిత సహస్రనామాలతో కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తారని పూజల అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అర్చకులు తెలిపారు.

## విద్యార్థిని ఆత్మహత్య కేసులో నిందితుడి రిమాండ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధింపులకు గురి చేసి ఆమె ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని ఒకళాశాలలో నేరేడుచర్లకు చెందిన ఓవిద్యార్థిని (17) డిప్లొమా ఒరెండో సంవత్సరం చదువుతున్నది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం రాంపురంకు చెందిన కొండమగుండ్ల విక్రమ్ అలియాస్ విక్కీ (20) సోషల్ మీడియా ద్వారా విద్యార్థిని పరిచయం చేసుకొని అనంతరం ప్రేమ పేరుతో వేధించసాగాడు. గత సంవత్సరం ఈవిషయంలో బాధితురాలి ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో విక్కీపైన కేసు కూడా నమోదు అయ్యింది. అయినప్పటికి అతను మారకుండా తరచుగా విద్యార్థిని వేధింపులకు గురి చేస్తున్నాడు. విక్కీ వేధింపులు తాళలేక తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థిని ఈనెల 19న కళాశాల హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన నిందితుడు విక్రమ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు. జిల్లాలో కొత్త వైన్స్‌లకు కేటగిరిల ఖరారు

## పారిశుద్య సిబ్బందికి యూనిఫారాలుఅందజేత

**శామీర్‌పేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



**అలియాబాద్** మున్సిపల్ పరిధిలోని పారిశుద్య సిబ్బందికి యూనిఫామ్స్, సబ్బులు, నూనెలను అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కె.చంద్రశేఖర్ అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలోపారిశుద్య సిబ్బంది, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్స్, అటెండర్స్,సిబ్బందికి సుమారు 83మందికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సన, ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, వివిధ సెక్షన్ల అధికారులు, సూపర్‌వైజర్లు, అధికారులు, వార్డు అధికారులు, అసిస్టెంట్లు, బిల్‌కలెక్టర్లు, డిఇఒలు, శానిటర్ జవాన్లు పాల్గొన్నారు.

## సహకార సంఘం సర్వసభ్య సమావేశం

***ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం 45వ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎండీ ఇ.రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణగార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షుతన జరిగే సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రతి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, అసెంబ్లీ వ్యవహారాలు-జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. రైతులు, సభ్యులు సకాలంలో హజరై సొసైటీకు సంబంధించిన పలు విషయాలపై చర్చించాలని సభ సజావుగా నిర్వహించేలా అందరూ సహకరించాలని ఎండీ కోరారు.

## ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు మరువలేనివి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుబావుడు ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీలు అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోగురువారం బిజెపి వ్యవస్థాపకులు, ఏకాత్మ మానవవాద సిద్దాంత రూపకర్త స్వర్గీయ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాయకులకు మహిపాల్‌రెడ్డి మిఠాయిలు తినిపించారు.మున్సిపల్‌ఉపాధ్యక్షులుగుండ్ల రామతీర్థ, ప్రధానకార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక, కార్యదర్శి మడిపడిగె అంజయ్య, సిద్దిరాజు, కోశాధికారి మెడబోయిన నరేశ్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, పల్లె అంజనేయులు, మంగు శ్రీనివాస్‌రావు, దేశం అభిమన్యుగౌడ్, కట్ట మధుసూధన్‌రెడ్డి, చంద్రకళ, మాధవి, కిరణ్‌కుమార్, మమతశర్మ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


సాయిదీప్తికి మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు

## నీట్‌లో సత్తాచాటిన సాయిదీప్తి

### ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు

**ఆమనగల్లు,సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన పెరికేటి సాయిదీప్తి నీట్‌లో ప్రతిభ చాటారు. 417 నీట్ స్కోరు సాధించిన విద్యార్థికి సూర్యపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు వరించింది. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సాయిదీప్తి చిన్నప్పటి నుండి చదువులలో చురుకుగా ఉంటూ అన్ని స్థాయిలో పరీక్షల్లో ప్రతిభను చాటింది. కాగా సాయిదీప్తి ప్రతిభను పట్టణ వాసులు కొనియాడుతూ అభినందించారు. ఎంబిబిఎస్ సీటు సాధించడంతో కూతురు ప్రతిభకు తల్లిదండ్రులు పెరికేటి యాదయ్యలు హర్షం వ్యక్తం చేస్తూ కూతురు సాయిదీప్తికి మిఠాయిలు తినిపించి సంబురాలు చేసుకున్నారు.


ఆకుతోటపల్లిలో పంటలను పరిశీలిస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

## పత్తి పంటల పరిశీలన

**ఆమనగల్లు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల వ్యవసాయాధికారులు గురువారం పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పత్తి పంటను పరిశీలించి తెగుళ్ళను గుర్తించారు. పంట ఎర్రబారడంతో దాని నివారించే చర్యల గురించి మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ రైతులకు వివరించారు. పోషకాల లోపంతో పత్తిపంట ఎర్రబరి చనిపోతున్నాయని తెలిపారు. మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో పత్తిపంటలను పరిశీలించారు. పంటలలో ఎదురవుతున్న పోషకాల లోపంను అధిగమించేందుకు పోషకాల మందులతో పిచికారి చేయాలని సూచించారు. పంటలలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు రైతులు రసాయనాలను పిచికారి చేయడంతో పంట దిగుబడి తుగ్గుతుందని వివరించారు. సేంద్రీయ ఎరువులు, పోషకాల పిచికారితో పంట దిగుబడి ఆశాజనకంగా వస్తుందని ఏఓ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

## ఆమనగల్లులో సినీనటి హరితేజ సందడి

**ఆమనగల్లు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో గురువారం ప్రముఖ సినీనటి హరితేజ సందడి చేశారు. మొబైల్ స్టోర్ ప్రారంభం సంధర్బంగా ఆమె ఆమనగల్లుకు విచ్చేసారు. నటి హరితేజ రాకతో ఆప్రాంతమంతా జనసంద్రంతో నిండిపోయింది. స్థానిక పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు. హరితేజ మొబైల్‌స్టోర్‌ను ప్రారంభించి అభిమానులకు అభివాదం చేశారు. హరితేజ వస్తున్న విషయం బాగా ప్రచారం కావడంతో జనం పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆమె స్టోర్ వద్దకు చేరుకోగానే యువత కేరింతలు కొట్టి సందడి చేశారు. కార్యక్రమంలో ప్రొప్రైటర్ మహేశ్‌గుప్త తదితరులు ఉన్నారు.

## యువకుడిపై కత్తితో దాడి

..కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడని తండ్రి ఘాతుకం
..దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు
..యాలాల పోలీసులకు పరస్పరం ఫిర్యాదులు

**యాలాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఎవరు లేని సమయంలో తన కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడని ఓ యువకుడిపై తండ్రి కత్తితో దాడి చేశాడు.ఈ దాడిలో యువకుడి తలకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి.ఈ సంఘటన వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని బెన్నూర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన అమృతప్ప అదే గ్రామానికి చెందిన మల్లప్ప కూతురు (మైనర్ బాలిక)తో బుధవారం రాత్రి ఎవరు లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో మల్లప్ప కత్తితో దాడిచేశాడు. ఈ క్రమంలో అమృతప్ప తలకు చేతులకు గాయాలయ్యాయి.అమృతప్ప తృటిలో తప్పించుకున్నాడు. గాయాలతో చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా తమ కూతురుతో అసభ్యంగా ప్రవర్తించాడని అమృతప్పపై పోక్సో కేసు పెట్టాలని బాలిక తండ్రి మల్లప్ప యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరో వైపు తనపై కత్తితో దాడి చేసిన మల్లప్పపై చర్యలు తీసుకోవాలని బాధిత యువకుడు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మే రకు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట,సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున లిక్కి వెంకటయ్య మృతి చెందాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలను, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ రూ. 5000 వేల రూపాయలను అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, గ్రామస్తులు భైరమోని బాలరాజు, రొయ్యల అంజయ్య, లిక్కి శ్రీశైలం, బెస్త యాదయ్య, సురేందర్ రెడ్డి, రమణ రెడ్డి, లిక్కి ఆంజనేయులు, లిక్కి శ్రీను తదితరులు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలోమండల కేంద్రంలో బుధవారం లిక్కి వెంకటయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి యువ నాయకుడు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా కేశంపేట గ్రామానికి చెందిన రతన్ ప్రింటర్స్ యజమాని తలసాని పవన్ కుమార్ రెడ్డి 3000 వేల రూపాయలు అందజేసి తన సానుభూతి తెలిపారు.

# అప్రోచ్ రోడ్డు అంతా గుంతల మయం


వంతెన వద్ద బురదమయంగా మారిన అప్రోచ్ రోడ్డు

**ధారూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని వాహనదారులు,స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధారూర్ మండల పరిధిలోని దోర్నాల-స్టేషన్ ధారూర్ గ్రామాల మధ్య వంతెన నిర్మించి, అప్రోచ్ రోడ్డు ను వదిలేశారు. సుమారు 20,30 గ్రామాల నుంచి ధారూర్ మండల కేంద్రానికి వెళ్ళాలంటే ఈ వంతెన దాటాల్సిందే, కానీ వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. రోజు వందల వాహనాలు రోడ్డుపై నుంచి ప్రయాణిస్తాయని, రాత్రి సమయంలో ఆదమరిస్తే మాత్రం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. అధికారులు కనీసం మట్టి పోయించి మరమ్మతులు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అప్రోచ్ రోడ్డు నిర్మించాలని స్థానికులు వాహనదారులు

# తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

### బిజెపి సీనియర్ నాయకుడు పున్నంచంద్ లాహోటి

**దుద్యాల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తామని కొడంగల్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకుడు పున్నం చంద్ లాహోటి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో నూతనంగా రెండు తాగునీటి బోర్ల ు డ్రిల్లింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత కొంతకాలంగా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడంతో తాత్కాలికంగా నీరు తెచ్చుకోవడానికి నీటి సౌకర్యం ఉన్న ప్రభుత్వ బోర్లు అందుబాటులో లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇదే విషయమై గ్రామానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు దత్తు, సంజీవ, చెట్టుకింద శ్రీశైలం, గోవింద్, యాదవ్‌లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రత ను గుర్తించి గ్రామానికి రెండు నూతన బోర్ల ు మంజూరు చేసిందన్నారు. అందుకుగా ను గ్రామంలోని కొత్త ప్లాట్ల


బోరు వేయిస్తున్న బిజేపీ నాయకులు

ప్రాంతం లో, పీర్ల మజీద్ ప్రాంతంలో రెండు బోర్ల ు వేయించారు. ఈ బోర్లు ఎంపీ ప్రత్యేక నిధులతో వేయించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీకాంత్, రాజు, భాస్కర్, మనోజ్ రెడ్డి, అభినవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లను స్వీకరిస్తేనే విద్యార్థులు సక్సెస్

### - వీసీఈ ప్రిన్సిపాల్ రవీంద్ర

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సవాళ్లను స్వీకరిస్తేనే సక్సెస్ సాధిస్తారని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ జేవీఆర్ రవీంద్ర అన్నారు. ఎలాంటి భయం లేకుండా తమ నైపుణ్యతకు పదును పెట్టాలని సూచించారు. బుధవారం రాత్రి కాలేజీ ఆవరణలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్-2025) నిర్వహించారు. నూతన సాంకేతిక విధానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో యువ ఇంజనీర్లు టీమ్ వర్క్ కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించవచ్చని ప్రిన్సిపాల్ అన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రధాన పోషిస్తోందని, విద్యార్థులు ఎలాంటి జంకు లేకుండా అప్‌డేట్ కావాలని సూచించారు. ఎలాంటి సవాళ్లనైనా సమర్థవంతంగా ఎదుర్కొనాలని తెలిపారు. సాంకేతిక యుగంలో విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చాలని తెలిపారు. వివిధ మంత్రిత్వశాఖలు, ఏజెన్సీల వాస్తవ సమస్యల పరిష్కారానికి ఫోకస్ పెట్టాలన్నారు. ఈ సందర్భంగా 263 విద్యార్థుల బృందాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. విద్యార్థులు సమర్పించిన సృజనాత్మకమైన ఎగ్జిబిట్లను చూసి ప్రశంసించారు. 50 అద్భుత టీములను గ్రాండ్ ఫినాలేకు ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ కర్నాటి, ఫ్యాక్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ పద్మిని, డాక్టర్ పీ.వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ గగన్‌దీప్ అరోరా పర్యవేక్షించారు. టెక్ నిపుణులు, ఇండస్ట్రీ లీడర్లు, ఎఐహెచ్ విజేతలు, మాజీ విజేతలు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనలో ముస్లింల ఇళ్లపై బుల్డోజర్ రాజకీయం



### -ఎమ్మెల్సీ శ్రవణ్ విమర్శ

**కొత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** హిందూ, ముస్లింలను రెండు కన్నుల్లా చూసిన కేసీఆర్ బీఆర్ఎస్ నేతలు, బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. జహంగీర్ పీర్ దర్గాలో వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ మసీహుల్లా ఖాన్ గురువారం నియాజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి బాబాకు చెదర్లు, దట్టీలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, జహంగీర్ పీర్ దర్గా తెలంగాణకు ఆధ్యాత్మిక శక్తినిచ్చే పవిత్ర ప్రదేశమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్ని మతాలను సమానంగా గౌరవించిన నాయకుడని, హిందూ, ముస్లింలను రెండు కన్నుల్లా చూసారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో హిందూ, ముస్లింలు అన్నదమ్ముల్లా కలిసి ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ముస్లిం మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, కొడంగల్‌లో మైనారిటీ ఆస్తులను ఆక్రమణకు గురిచేస్తున్నారని, స్మశానవాటికలు కూల్చివేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాదులో హైడ్రా పేరుతో పేద ముస్లింల ఇళ్లను కూల్చివేస్తున్నారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ బుల్డోజర్ రాజకీయం తరహాలోనే తెలంగాణలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఆజాం అలీ, బద్రుద్దీన్, కడేపల్లి శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, పెంట నోళ్ల యాదగిరి, పాపయ్య యాదవ్, గోపాల్ నాయక్, దన్నాడ జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి

**కేశంపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** మనము ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మంచి వాతావరణంతో అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కొత్తపేటలో రామాలయం వద్ద, కేశంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే నినాదంతో మహా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తోపాటు అధికారులు ఎంపీఓ కిష్టప్ప ,ఈసీ అజీజ్, పంచాయతీ కార్యదర్శి జగన్, ప్రజా ప్రతినిధులు కొత్తపేట మాజీ సర్పంచులు కామ్లెకార్ నవీన్ కుమార్, జగదీశ్వర్, మాజీ ఎంపిటిసి పసల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నరేష్ యాదవ్,నాయకులు జగన్ రెడ్డి, కృష్ణ, మండలి వెంకటేష్, కుంటి లక్ష్మయ్య,సాయిలు, పాలది శ్రీను, విజయ్, చుక్క శ్రీను,మల్లేష్,కృష్ణ,శ్రీధర్, నర్సింహ, శ్రీకాంత్, కారోబార్ జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వాహేద్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు

## జనసేవా పథంలో పండిట్ దీన్ దయాల్ స్ఫూర్తి

### - బీజేపీ నాయకుల నివాళులు


నివాళులర్పిస్తున్న నాయకులు

**కొత్తూరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** సమాజహితం కోసం దీన్ దయాల్ సిద్ధాంతాలను ఆచరణలోకి తెద్దాం బిజెపి నేతల పిలుపు. గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు అమడాపురం రణధర్ గౌడ్ ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్, నాగరాజు చారి సహ పలువురు పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతరూపకర్త, సంఘసంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ దూరదృష్టి కలిగిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన ఉపాధ్యాయ్ ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొడ్డు జగన్, మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్ ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్, ఏనుగు విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి శివ నాయక్ మరియు మైలారం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిద్దాం

### - బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 25, (ప్రభాత వార్త) :** జన్ సంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను షాద్‌నగర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు లష్కర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విష్ణువర్ధన్‌రెడ్డి దీన్ దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగిద్దాం అని పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్నగౌడ్, కుడుముల బాల్‌రాజ్, రాజునాయక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**యాచారం, సెప్టెంబర్ 25, (ప్రభాత వార్త) :** దీన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు జరుపల విజయ్‌నాయక్ అధ్యక్షతన జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ మహాత్ముని ఆలోచనలు అతను ఆవలంబించిన సిద్ధాంతాల వల్లనే భారతీయ జనతా పార్టీ ఈ స్థాయిలో ఉందని నరేంద్రమోడీ కూడా అతను చెప్పిన సిద్ధాంతాలు ఆవలంభిస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు విష్ణుమూర్తి పంతులు,జిల్లా కార్యదర్శి రాజు, సేవ పక్వాడ జిల్లా కో కన్వీనర్ మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,దేవరకొండ ఈ శ్వర్, సంతోష్ గుప్త, మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, పత్తి రాజు, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కాలే శ్రీశైలం, కుంటి మల్లేష్, గంగల శ్రీశైలం,పాల్గొన్నారు.


యాచారంలో భారతీయ జనతా పార్టీ నాయకులు



## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**కేశంపేట,సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామానికి మంజూరైన అంగన్వాడి భవననిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన బొదునంపల్లి తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ నీల లావణ్య పాండు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి భవనం లేక చిన్నారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఈ విషయాన్ని షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అడిగిన వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే శంకర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నర్సింగారావు, పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో చెట్ల ప్రాధాన్యత కీలకం

### స్వచ్ఛతా హి సేవలో డిఆర్‌డిఓ శ్రీలత

**యాచారం,సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మండల పరిధిలోని గడ్డ మల్ల య్యగూడ గ్రామం లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రక్షణ పరిశోధన అభివృద్ధిసంస్థ అధికారి శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిసరాల పరి శుభ్రతలో మొక్కల పెంపకం ప్రధానమని, ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని, పర్యావరణ పరిరక్షణలో చెట్ల ప్రాధాన్యత కీలకమన్నారు. రోజువారి జీవితంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు. పేరుకుపోయిన వ్యర్థ పదార్థాల వల్ల రోగాలపై ప్రజలకు అవగాహన కలిపించాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో భాగంగ హార్టికల్చర్ ప్లాంటేషన్, మానవహారం, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించి, ఫోటోలు దిగారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాధా రాణి, యం జీ ఎన్ ఆర్ ఈజీఎస్అధికారులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.


డిఆర్డిఓ శ్రీలత ఎంపీడీవో రాధా రాణి , ఎం పి ఓ శ్రీలత

## యూరియా కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**యాచారం,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** యూరియా కొరతతో ఒక వైపు వేసిన పంటలు ఎండున్నాయి, మరోవైపు యూరియా కోసం రైతులు పస్తులు ఉండి వేచిచూడాల్సిన దయనీయమైన దుస్థితి నెలకొందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసిల్దార్ కార్యాలయం రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించి, తహసీల్దార్ అయ్యప్పకు, ఎంపీడీఓ రాధారాణికి మెమో రండం ఇచ్చారు. మాధవరెడ్డి మాట్లాడుతూ గత నెల రోజులుగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవు తుంటే ప్రభుత్వం, సంబంధిత అధికారులు యూరియా కొరత పై స్పందించకపోవడం బాధాకరమన్నారు. అందరి కడుపు నింపే రైతు పస్తులుండి మరీ యూరియా కోసం వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి నేడు నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.




అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ నవీన్‌కుమార్

# అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

**కేశంపేట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** అమ్మవారి చల్లని చూపులు ప్రజల అందరిపై ఉండాలని కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాల్గవ రోజున అమ్మవారిని శ్రీ కాత్యాయనిమాతగా అలంకరించారు. కొత్తపేట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీఓ కిష్టప్ప, పంచాయతీ కార్యదర్శి జగన్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్,నాయకులు మామిడి యాదయ్య గౌడ్, నరేష్ యాదవ్, జగన్ రెడ్డి, కృష్ణ, పాలది శ్రీను, విజయ్, చుక్క శ్రీను,తట్టెపల్లి నర్సింహ, గెల్వారెడ్డి, మల్లేష్,కృష్ణ, శ్రీశైలం తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**ఆమనగల్లులో..**

**ఆమనగల్లు,సెప్టెంబర్25, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంతోపాటు పలు గ్రామాల్లో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలు గురువారం నాటికి నాలుగువ రోజుకు చేరుకున్నాయి. భక్తులు అమ్మవారిని రోజుకు ఒక రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో నాలుగువ రోజు అమ్మవారు కాత్యాయనిదేవి అవతరంలో అమ్మవారిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటి సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఆయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతం పలికారు. ఆలయం



తరుపున మహిళా భక్తులు ఎమ్మెల్యే కసిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కాగా ఉత్సవాల సంధర్భంగా ఆలయం లో జరుగుతున్న ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణం సంతరిం చుకున్నాయి. దేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవాలకు



హాజరైన భక్తులకు నిర్వహకులు అన్న ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మా, ప్రతినిధులు బికుమాండ్ల డాక్టర్ శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీధర్, మెండెం చంద్రశేఖర్‌గుప్త, నటరాజ్‌యాదయ్యగుప్త, ఆనంద్, కండె లింగయ్య, కండెసుమన్, బికుమాండ్ల సుధాకర్ తదితరులు ఉన్నారు.

**శెట్టిపల్లిలో....**

మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో దేవిశరన్నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఉత్సవాలను తిలకించేందుకు స్థానిక భక్తులతోపాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల భక్తులు గ్రామానికి తరలివస్తున్నారు. గురువారం అమ్మవారికి మాజీ సర్పంచ్ గోదాదేవిసత్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

**యాచారంలో**



**యాచారం, సెప్టెంబర్24, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో జ్ఞాన సరస్వతి ఆలయం లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిలా దర్శనం ఇచ్చారు. విశేష కార్యక్రమంలో నందినాథ క్షేత్రం, చుట్టుపక్కన గ్రామాలు, హైదరాబాద్, నల్గొండ పరిసర ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 200 మంది మాతృమూర్తులతో సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, అన్న పూజ, కుంకుమార్చణ కార్యక్రమం తో పాటు అమ్మవారి అఖండ హారతి అన్న ప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సదా వెంకట్ రెడ్డి , రాఘవేంద్ర శర్మ, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి , అంజయ్యగుప్త, వ్యాన్నవాడ శివ కుమార్ రెడ్డి, రుద్రమ, అనిత, రజిత, వీణా గ్రామస్తులులో పాల్గొన్నారు.